## పూడూర్‌లో 10న ఆంజనేయస్వామి సంప్రోక్షన ఉత్సవాలు

**మేడ్చల్, ఆగస్టు 8. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో ఈ నెల10న ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభం, సంప్రోక్షన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ భక్త బృందం సభ్యులు తెలిపారు. గ్రామంలోని ఎర్ర చెరువు సమీపంలోనూతనంగా నిర్మించిన రామభక్త అందజేయ స్వామి ఆలయ ప్రారంభం సందర్భంగా సంప్రోక్షన మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, అభిషేకాలు,చేపట్టి మద్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు, భక్తులు పాల్గొన్ని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## వజ్రోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



మేడ్చల్ జిల్లాలోని మహిళా ప్రజాప్రతినిధులు (ఎంపిపిలు,జడ్పీటిసిలు) ఎమ్మెల్సీ కవితను వజ్రోత్సవ వేడుకల్లో కలిసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8, ప్రభాతవార్త**
నగరంలో జరిగిన స్వతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమంలో పాల్గొనటానికి మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు జడ్పీటిసిలు, ఎంపిపిలు, కోఆప్షన్ సభ్యులు వాహనంలో తరలివెళ్లారు. సోమవారం మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి వాహనంలో జిల్లాకు చెందిన జడ్పీ వైస్‌చైర్మన్ బి.వెంకటేశ, జడ్పీటిసిలు ఎం.అనితలాలయ్య, శైలజ, ఎంపిపిలు రజితరెడ్డి, డి.ఎల్లుబాయిబాబు, వి.హారికమురళీగౌడ్, ఇందిరలక్ష్మినారాయణగౌడ్,జడ్పీకోఆప్షన్ సభ్యులు జహీర్, మరి కొందరు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అయితే ఆ తరువాత స్వతంత్ర భారత వజ్రోత్సవ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవితను మేడ్చల్ జిల్లాలోని వివిధ మండలాల మహిళా జడ్పీటిసిలు ఎం.అనిత, శైలజ, ఎంపిపిలు రజిత, డి,ఎల్లుబాయి, వి.హారిక, ఎం.ఇందిరలు మర్యాద పూర్వకంగ కలిశారు. సోమవారం మేడ్చల్ జిల్లా పరిషత్ నుంచి నగరంలో సిఎం కెసిఆర్ ప్రారంభించిన వజ్రోత్సవ వేడుకలకు వెళ్లి కలిశారు.



మేడ్చల్ జిల్లాపరిషత్ కార్యాలయం నుంచి వాహనంలో తరలివెళ్లిన జడ్పీటిసిలు.ఎంపిపిలు, కోఆప్షన్‌సభ్యులు, జడ్పీసిఇఓ, అధికారులు, తదితరులు



75వ స్వతంత్రభారత వజ్రోత్సవ వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డితో పాటు వెళ్తున్న ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ చైర్‌పర్సన్లు పావనియాదవ్, కొండల్‌రెడ్డి ఇతర మునిస్పాలిటీల చైర్మన్లు

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

**- కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం**
**- మాజీ మంత్రి డికే అరుణ**



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి డికే అరుణ



బైక్ ర్యాలీలో పాల్గొన్న నేతలు

**తాండూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :**
వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు ఖాయమని మాజీ మంత్రి, బిజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. గత ఏడేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమి లేదని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడుదామని అన్నారు. సోమవారం తాండూరు మండల పరిధిలోని జిన్‌గుర్తి, సిరిగిరిపేట్, గౌతాపూర్ తదితర గ్రామాలలో ప్రజాగోస బీజేపీ భరోసా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డికే అరుణ ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్‌తో కలిసి ఆమె బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి డికే అరుణ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆశించామని, కాని ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చలేక పోయిందని అన్నారు. తెలంగాణ ప్రజలు రెండు సార్లు కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. రాష్ట్రంలో సీఎం కేసిఆర్ మోసపూరిత పాలన చేస్తున్నారని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామని చెప్పిన కేసీఆర్ కేవలం తన కుటుంబం కోసమే తెలంగాణను నిర్మించుకున్నారని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి, డబుల్‌బెడ్‌రూంఇండ్లు, స్వంత స్థలము ఉన్న వారికి ఇండ్లు కట్టు కోవడానికి డబ్బులు ఇస్తామని హామీలిచ్చిన కేసిఆర్ సర్కార్ హామీల అమలులో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ప్రాణహిత చేవే ళ్ళ, కాళేశ్వరం ప్రాజెక్టుల డిజైన్ల మార్పులతో కోట్లాది రూపాయిలు దోపిడి చేసారని ధ్వజమెత్తారు. దేశంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలం గాణను ప్రాజెక్టుల డిజైన్ల పేరిట అప్పుల తెలంగాణగా మార్చిన ఘన త సిఎం కేసిఆర్‌కే దక్కిందని అన్నారు. సిఎం కేసిఆర్ తన స్వంత ప్రజాదరణ కోసం కోట్లాది రూపాయిలను పత్రిక ప్రకటనలకు ఖర్చు చేస్తున్నారని, పంట నష్టం, పేదల పించన్లు ఆలోచన చెయ్యరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైకుంఠధామం, పల్లెప్రకృతి వనాలు, రైతు వేదికలు, 5 కిలోల ఉచిత బియ్యం తదితర పథకాలు బిజేపివేనని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు దేశ ప్రధాని నరేంద్రమోడి చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. దేశ ప్రజల చూపు ప్రధాని నరేంద్రమోడి వైపు ఉందని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. పేదల కలలు సాకారం చేసేందుకు బిజేపి అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారని, ఒక్కసారి బిజేపికి అవకాశం ఇవ్వాలని కోరారు. కేసీఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడుదామని అన్నారు. ప్రజలందరిని సమానంగా చూసే వ్యక్తి ప్రధాని నరేంద్రమోడేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ, ముస్లిం మతసామరస్యానికి ప్రతీక

**-నేడు మొహర్రం... పీర్ల సందడి**



ఘట్‌కేసర్‌లో ఊరేగింపుకు ముస్తాబైన పీర్లు

**ఘట్‌కేసర్, ఆగష్టు 8, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలో మొహర్రం సందర భంగా పీర్ల సందడి నెలకొంది. పలు గ్రామాల్లో ప్రతిష్టించిన ఆలంను మొహర్రం సందర్భంగా మంగళవారం ఊరేగించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. హిందూ, ముస్లీం సోదరుల మధ్య మతసామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగను ఘనంగా జరుకుంటారు. ఘట్‌కేసర్, కొండాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్, చౌదరిగూడ సాదత్‌ఆలీగూడ, మక్తా తదితర గ్రామాల్లో పీర్ల కొట్టాలలో ఆలంలను ప్రతిష్టించి నిత్యం ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నారు. డప్పుశబ్దాల మధ్య దట్టీలు, పూలతో అలంకరించిన పీర్లను ఊరేగిస్తున్నారు. ప్రజలు తమ ఇంటికి వచ్చే పీర్లను దైవంగా భావించి దట్టీలు, డబ్బులు, కుడుకలు కట్టి పత్యాలు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. గత వారం రోజులుగా జరుగుతున్న మొహర్రం ఉత్సవాలు మంగళవవారం అర్ధరాత్రితో ముగియనునా న్నయి.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే పట్నం



ఎల్ఓసి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

**దౌల్తాబాద్,ఆగస్టు 8,ప్రభాతవార్త:**
సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరంలాంటిదని ఆపదలో ఉన్న ప్రతీ పేదకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో దౌల్తాబాద్ మండల్ నాగసార్ గ్రామానికి చెందిన సుబాన్‌రెడ్డి కుటుంబానికి ఎల్ఓసీ ద్వారా 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విలువగల చెక్కును ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటున్నారని,అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి అయ్యేఖర్చు ప్రభుత్వం భరిస్తూ ఎల్ఓసీని అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నాగసార్ గ్రామానికి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8, ప్రభాతవార్త**
స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. వజ్రోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు దేశభక్తిని పెంపొందించే విధంగ భారత స్వతంత్ర వజ్రోత్సవాలను జిల్లా యంత్రాంగం ఘనంగ నిర్వహించాలని అన్నారు. జాతీయ పతాకాలను ఇళ్ల వద్ద రెపరెపలాడే విధంగ ప్రజాప్రతినిధులు చూడాలన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసే క్రమంలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్తగ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగ వజ్రోత్సవాల నిర్వాహన జరగాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యం చేసి విజయవంతం చేయాలన్నారు. 8న సిఎం వజ్రోత్సవ వేడుకలను ప్రారంభించారని, 9న ఇంటింటికి జాతీయ పతాకాలు పంపిణీ చేయటం, జిల్లా కలెక్టర్‌కు అందజేస్తారని, మంత్రులచేత అన్ని జిల్లా కేంద్రాల్లో పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని మండలాలకు, గ్రామపంచాయతీలకు పంపటం జరుగుతుందన్నారు. 10న వనమహోత్సవం, మొక్కలు నాటటం, ఫ్రీడమ్ పార్కుల ఏర్పాటు, జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు,పట్టణ,స్థానిక సంస్థలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ నెల 21వ తేదీ వరకు జరిగే వజ్రోత్సవ రోజు వారి కార్యక్రమాన్ని కలెక్టర్ వివరించారు. వజ్రోత్సవ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనేలా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రచారం ముమ్మరంగా చేయాలని అందరిని భాగస్వాములను చేయాలని కలెక్టర్ హరీశ్ సూచించారు.

# ప్రమాదకరంగా మారుతున్న వాగులు

**-వంతెనల నిర్మాణంలో ఆశ్రద్ధ చూపుతున్న ఆర్ అండ్ బి**



రోడ్డుపైనుండి ప్రవహిస్తున్న కల్‌ఖోడ వాగు



తాడుసాయంతో వాగు దాటుతున్న గుర్రంగటు తాండా వాసులు

**మర్పల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త :**
భారీగా కురుస్తున్న వర్షాలతో వాగులు పొంగిపొర్లుతున్నాయి ప్రమాదాలు ప్రాణాలు పోతునే ఉన్నాయి మండలంలోని తిమ్మాపూర్ కుడుగుంట రావులపల్లి గుర్రంగట్టుతాండా కల్‌ఖోడా నర్సపూర్ తాండా తుమ్మలపలి సిరిపూరం గ్రామాల్లో వాగులు ప్రమాదరకంగా మారాయి. వర్షాలు కురిసినప్పుడు ఈవాగులు ప్రమాదకంగా రోడ్డుపైనుండి వాగులు పొంగి పొరలుతాయి. పెద్ద వాగులకు వంతెనలు నిర్మించకపోవడంతో వాగువచ్చినప్పుడు ప్రజలు ప్రయాణికులు వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు . వాగులు దాటడానికి పోయిరలు ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు.గత సంవత్సరం మండలంలోని తిమ్మాపూర్ వాగుదాటడానికి వెల్లి ప్రవాహానికి కారు కొట్టుకుపోగా నవ వధువుతో పాటు మరో ఇద్దరు మృతి చెందగా వరుడు మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడిన సంగతి విదితమే అలాగే మండలంలోని గుర్రంగట్టు తాడా వద్ద వాగు దాటడానికి పోయి పోయి మహీళ మృతి చెందిన సంగతి విధితమే సిరిపూరం వాగులో గతంలో ఇద్దరు కొట్టుకుపోయి. ప్రాణాలతో బైట్టపడినసంగటనవిదితమే ప్రామాదాలు జరిగినప్పుడు ఆధికారులు నాయకులు వంతెనలు నిర్మిస్తామని చెప్పడం చేతులు దులుకోవడం జరుగుతుందని పలువురు ఆటున్నారు చిన్న వాగులకు వంతెనలు కట్టి పెద్దవాగులను వదిలేయడంతో పలు పమాదాలు జరుగుతునే ఉన్నాయి ప్రమాద కరంగా ఉన్నావాగులపై వంతెనలు నిర్మాణం ఆర్ అండ్ బి అధికారులు ఆశ్రద్ధ వహిస్తున్నరని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు వర్శాకాలంలో ప్రయాణాలు చేయాలన్న వాహన దారులు బయపడుతున్నారు వాగులు వస్తై గంటల తరబడి వాగు వద్ద ఉండవలసి వస్తుందకి వాహానదారులు అంటున్నారు తమ తమ గ్రామాలకు పోవాలంటే వాగులు దాటవసి వస్తుందని దానితో పలు ప్రమాదాలు జరుగున్నాయిని ప్రాణాలు ఆర చేతిలోపెట్టుకొని వాగులు దాటవసి వస్తుందని గుర్రంగట్టు తాండా పోవాలంటె వాగుదటవసిందే తమ వాగుకు వంతెన నిర్మించాలని వచ్చిన అధికారులను నాయకులను ఎన్ని సార్లు అడిగిన పలితం లేకుండ పోతుందని ఆ తండా వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదాలు జరినప్పుడు ఆధికారులు స్పందించడం తీరా మర్చిపోవడం ఆనవాయితీగా మారిందని ప్రమాదాలు జరుగక ముందే ఇప్పటికైన అధికారులు స్పందించి వాగులపై వంతెనలు నిర్మిచాలని మండల ప్రజలు కోరుతున్నారు

# ప్రజా సమస్యలు తీర్చటమే ప్రజావాణి లక్ష్యం

**-జిల్లా అదనపు కలెక్టర్**
**-కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం**
**-ప్రజల నుంచి అందిన 39ఫిర్యాదులు**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు,ఫిర్యాదులు స్వీకరించి వారితో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్(ఎఫ్ఎసి) లింగ్యానాయక్,పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8, ప్రభాతవార్త**
ప్రజా సమస్యలు పరిష్కరించటమే ప్రజావాణి లక్ష్యమని, సమస్యలు తెలుసుకుని వాటిని తీర్చటమే ప్రజావాణి ఉద్దేశ్యమని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్(ఎఫ్ఎసి) లింగ్యానాయక్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 39ఫిర్యాదులు,వినతులు ప్రజల నుంచి అందినట్లు ఆయన వివరించారు. వెంటనే ఆయన సంబంధిత జిల్లా అధికారులను ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించటంలో అధికారులు ముందు ఉండాలన్నారు. దీనిలో పలువురు జిల్లా సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**..చట్టవిరుద్ధంగా ఇచ్చిన నిర్మాణ అనుమతులు రద్దు చేయాలి**

..కీసర మండలంలోని రాంపల్లి దాయర గ్రామంలో వివాదంలో ఉన్న భూమిలో చట్టవిరుద్ధంగ నిర్మాణాలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని నిబంధనలకు విరుద్ధంగ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ పంచాయతీ కోఆప్షన్‌సభ్యులు కందాడి హన్మంత్‌రెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులో కలెక్టర్‌ను ఆయన కోరారు.

## తిరంగ యాత్రకు పెద్ద ఎత్తున తరలిరావాలి

**మొయినాబాద్ అగస్టు 8, ప్రభాతవార్త :**
స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు నిండుతున్న సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటు ఎఐసీసీ ఆదేశాల మేరకు టీపిసిసి వజ్రోత్సవాలు నిర్వహించాలని పిలుపు మేరకు మంగళవారం చేవెళ్ల నియోజకవర్గంలో 75 కీలోమీటర్ల పాదయాత్రకు కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు శాబాద్ దర్శన్ పలుపునిచ్చారు, సోమవారం విలేకర్ల సమావేశంలో శాబాద్ దర్శన్ మాట్లాడుతూ మన భారతదేశానికి 75 ఏండ్ల స్వాతంత్రన్ని పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఏఐసీసి అధ్యక్షురాలు సోనియా గాంధీ పిలుపుమేరకు నియోజకవర్గంలో జాతీయ జెండాతో 75 కీలోమీటర్ల పాదయాత్ర కోనసాగుతుందన్నారు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు ముందుగానే నక్కలపల్లి గ్రామానికి చేరుకోవాలని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ తాజా మాజి జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మేదావులు, విద్యార్థులు, యువకులు, పెద్ద ఎత్తున ఈ పాదయాత్రలో పాల్గోనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ మందాడి చెంద్రారెడ్డి, శ్రీరామ్‌నగర్ ఎంపీటిసి రాంరెడ్డి, భోల్లిగిద్ద సత్యానారాయణ, గడ్డం వెంకట్ రెడ్డి, తదితర నాయకులు పాల్గోన్నారు.



## డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు స్థానికులకే కేటాయించాలి



మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీష్‌కు వినతిపత్ర ం అందజేస్తున్న ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఆగష్టు 8, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు స్థానిక ఇళ్లు లేని నిరుపేదలకు మాత్రమే కేటాయించాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడి కోరారు. ఈమేరకు సోమవారం కీసరలోని మేడ్చల్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హరీష్‌ను కలిసిటు బిహెచ్‌కె ఇళ్ల కేటాయింపుపై వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్ మండలంలోని వెంకటాపూర్, ప్రతాపసింగారం గ్రామాల్లోని ప్రభుత్వభూమిలో 4,600 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించారని తెలిపారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి సంవత్సరం గడుస్తున్నా లబ్దిదారులకు కేటాయించడం లేదని పేర్కొన్నారు. స్థానికంగా ఇళ్లు లేని నిరుపేదలు వేల మంది ఉన్నారని అర్హులైన లబ్దిదారులను గుర్తించి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేసి త్వరగా అప్పగించాలని ఎంపిపి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## కలెక్టరేట్ ఎదుట రజక సంఘాల నాయకుల ధర్నా

**-రజకబంధు ఏర్పాటు చేయాలి -సమస్యలు పరిష్కరించాలి**




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసిన రజకసంఘాల నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు రజక సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. రాష్ట్ర కమిటీల పిలుపుల మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి నిరసనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు అయినా రజకుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని, రజకులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని రజక సంఘాల నాయకులు అందజేశారు. ఈ సందర్భంగ పలువురు నాయకులు మాట్లాడుతూ రజకుల కోసం రజకబంధు ఏర్పాటు చేసి ప్రతి ఒక్క రజకునికి 10లక్షల రూపాయలు రజకబంధు కింద ఇవ్వాలన్నారు. మోడ్రన్ ధోభీఘాట్స్ నిర్మాణాలకు స్థలాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థల్లో వృత్తిని కాంట్రాక్టును రజకులకు ఇవ్వాలన్నారు. నూతన రజక సొసైటీలు రిజిస్ట్రేషన్ వెంటనే చేపట్టాలన్నారు. క్రీడామైదానాలు, హరితహరాల పేరుతో రజక అభివృద్ధి స్థలాలను తీసుకోవటం ఆపాలన్నారు. 50ఏళ్లు పైబడిన వారికి వృత్తిదారులు ఫింఛన్లు ఇవ్వాలన్నారు. రజకులకు సామాజిక భధ్రతపై రక్షణ చట్టం తీసుకరావాలన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు రజక వృత్తిదారులకు ఇవ్వాలన్నారు. పలు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైల్ల ఆశయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అంబే చక్రపాణి, జిల్లా కార్యదర్శి జ్యోతిఉపేందర్, తెలంగాణ రజకసమితి రాష్ట్ర అధ్యక్షులు ముంజంపల్లి రాములు, రాష్ట్ర కార్యదర్శి సకినాల రవి, కోశాధికారి జంజిరాల సత్యనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొండ్రాతి నరేశ్, గౌరవసలహాదారులు జి.రాజు వెంకన్న, ఎం.యాదయ్య, సభ్యులు కొమురయ్య, వెంకన్న, సైదులు, ప్రభాకర్, ప్రవీణ్, అజయ్, సాయి, లింగం, రాజు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్ గౌడ్**

**నందిగామ అగస్టు8,ప్రభాతవార్త :** రాబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కనివిని ఎరుగని రీతిలో నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్ గౌడ్ పిలుపునిచ్చారు.అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్ర మంలో భాగంగా జరిగే ఈ స్వాతంద్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాన మంత్రి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయడం ,మొబైల్ ఫోన్‌లో ప్రోఫైల్ పిక్‌గా జాతీయ జెండాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా హార్ ఘర్ తిరంగా అంశంపై కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.75 సంవత్సరాల స్వాతంత్ర్యం అనేక మంది త్యాగధనుల ఫలితమని అన్నారు.స్వతంత్ర భారత వజ్రోత్సవాలు ప్రతి భారతీయుడు గర్వపడే రీతిలో మువన్నెల జెండాను ఎగురవేసి భారతీయుతను చాటుకోవాలని పిలుపునిచ్చారు.

## పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కలేనా ?

**-బిజెపి మండల అధ్యక్షుడు సంతోష్‌చారి**

**పాపన్నపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** గూడులేని పేదల కుటుంబాలకు రెండు పడకల గదుల ఇళ్లు కలగానే మిగిలిపోతోందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సంతోష్‌చారి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని చారారం, రామతీర్థం గ్రామాల్లో పేదలకోసం నిర్మించిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సంతోష్‌చారి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా పేదలకు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ఇటీవల కురిసిన వర్షాలతో నివాసం ఉంటున్న ఇళ్లు కూలే దశలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సామూహిక గృహాల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల సుధాకర్, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో రాష్ట్ర స్థాయి కరాటే పోటీల నిర్వహణ

**-ప్రతిభ కనబరిచిన మెదక్ విద్యార్థులు**

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి కరాటే పోటీలను రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా వారు శ్రీ చంద్రకళ మెమోరియల్ 13వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను సోమవారం మెదక్ పట్టణంలోని నిర్వహించినట్లు రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ అకాడమీ ఇండియా ఫౌండర్, డైరెక్టర్ నగేష్ మాస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో 13వ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు జరిగాయని తెలిపారు. ఈ పోటీలకు సుమారు 33 జిల్లాల నుండి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఈ పోటీలకు మెదక్ పట్టణానికి చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించినట్లు వారు తెలిపారు. ఈ పోటీలకు డీఈవో రమేష్, డీఎస్‌వో నాగరాజు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్‌లు హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ రాష్ట్ర స్థాయిలో పోటీల్లో మెదక్ టీమ్ 100 పాయింట్స్‌తో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుందని వారు అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ దినకర్, రియాజ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు

**శివ్వంపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా మారాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎమ్మెల్యే మదన్‌రెడ్డితోపాటు శివ్వంపేట మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు కలిశారు. అదేవిధంగా అభివృద్ధిలో చాలా కాలంగా వెనుకబడి ఉన్న శివ్వంపేట మండలానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ వారితో మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి శివ్వంపేట మండలంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసినవారిలో జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు వై.రమణాగౌడ్, నాయకులు గొరై వెంకట్‌రెడ్డి ఉన్నారు. అనంతరం శివ్వంపేట మండలానికి చెందిన టీఆర్ఎస్‌వీ జిల్లా కన్వీనర్ సుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసి తన వివాహానికి రావాలని వివాహ పత్రికను అందజేశారు. వారి వెంట మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బొంతు రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

### సాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రత్యేక అవకాశం

నాగారం ఆగస్టు8,ప్రభాతవార్త : దేశంలో రూపుదిద్దుకున్న ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క డిజిటల్ బి2బి మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్,తన సభ్యుల కోసం ఫ్రీడమ్ సేల్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది.75సంవత్సరాల సాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్నందున,ఫ్రీడమ్ సేల్ 75 రీసన్స్ టూ సెలబ్రేట్ అనే థీమ్ చుట్టూ కేంద్రీకృతమైన ఉంటుంది ఇది సభ్యులకు ఆరువేల విస్తృత ఉత్పత్తుల మీద 75శాతం వరకు పొదుపులను ఆస్వాదించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది.అన్ని స్టోర్‌లు మరియు ఆన్‌లైన్ ఛానెల్‌లలో ఆ 8వతేది నుండి 15 మధ్య సేల్ అందుబాటులో ఉండబోతోందని వెల్లడించింది.

## పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**వెల్దుర్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** సమస్యలు పరిష్కరించలని కోరుతూ సోమవారం వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీల సిబ్బంది నిరసన వ్యక్తం చేసి అనంతరం ఎంపీడీవో జగదీశ్వరచారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖలు, సంస్థలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, క్యాజువల్, డైలీ వైజ్, ఫుల్ టైమ్, కాంటన్‌జెంట్, పార్ట్ టైం వర్కర్స్‌తో పాటుగా వేతనాలు చెల్లించాలన్నారు. రాష్ట్రంలో జీవో 60ని విడుదల చేస్తూ వివిధ కేటాగిరీలకు రూ.15,600 నుండి రూ.19,500, రూ.22,750లుగా నిర్ణయించిందని, జూన్ 1, 2022న జీవో నెంబర్ 4ను విడుదల చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రూ.16,500 నిర్ణయించారన్నారు. అందుకు వివిధ శాఖల్లో గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బందికి సైతం జీతాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ నాయకులు గౌరీ, గ్రామ పంచాయితీ సిబ్బంది పెంటయ్య, పోచమ్మ, స్వామి, ప్రభాకర్, రాములు, బుచ్చయ్య, ఆయా గ్రామాల పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## 300 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తాం

శామీర్ పేట ఆగస్టు8, ప్రభాతవార్త : హైదరాబాద్‌కు చెందిన శ్యాన్ టర్బైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పవర్ ప్లాంట్లు,పెట్రో కెమికల్స్ స్టీలు, ఫెర్టిలైజర్స్,సిమెంట్,పేపర్ తదితర పరిశ్రమలకు అంతర్జాతీయంగా సేవలు అందిస్తుంది.సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో శ్యాన్ టర్బైన్ సర్వీసెస్ వారి రెండో ప్లాంటును మంత్రి హరీష్ రావు,ఎంపి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి,అరెకపూడి గాంధీలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎండి పి.సత్యనారాయణ మాట్లాడుతూ...మంత్రి హరీష్ రావు ఈ ప్లాంటును ప్రారంభించడానికి వచ్చినందుకు ఎంతో సంతోషిస్తున్నామని ఈ ప్రాంతంలో 300 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తుందని మా సాంకేతిక,ఇంజనీరింగ్ సామర్థ్యం నాణ్యతకు పెద్దపీట వేస్తుందన్నారు.

## రైతు శ్రీశైలంను పరామర్శించిన టిడిపి నేతలు

**మెదక్ అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** కౌడిపల్లి మండలంలో దేవలపల్లి గ్రామంలో రైతు శ్రీశైలం తాతల కాలం నాటి నుండి సాగు చేసుకుంటున్న 5 ఎకరాల భూమి అటవీ అధికారులు లాక్కుంటున్నారని ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడి మెదక్ గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీశైలంను మెదక్ పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎండి.అఫ్జల్ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి, నాయకులతో కలిసి హాస్పిటల్‌లో పరామర్శించారు. తరువాత టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింలు, మెదక్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి ఇల్లెందుల రమేష్, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, మెదక్ నియోజకవర్గ ఇంచార్జి గంగాధర్‌రావులతో ఫోన్‌లో రైతు శ్రీశైలంతో మాట్లాడించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు శ్రీశైలంతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వంతో పోరాడి న్యాయం చేస్తామని భరోసా కల్పించారు.

## బోనాలు తెలంగాణ సాంప్రదాయానికి అద్దం పడతాయి:మల్‌రెడ్డి రాంరెడ్డి

ఎల్.బి.నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:బోనాలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అర్థం పడతాయని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. శ్రావణమాసం బోనాల సందర్భంగా కొత్తపేట డివిజన్‌లో యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయిరాం ఆధ్వర్యంలో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించగా మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాంరెడ్డిని శాలువాతో సత్కరించారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో శ్రీపాల్‌రెడ్డి, నర్సింహయాదవ్, గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా ఫలహారం బండి ఊరేగింపు

ఎల్.బి.నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: అంగరంగ వైభవంగా ఫలహారం బండి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్ విజయపురికాలనీ పోచమ్మ, యల్లమ్మ, మైసమ్మ అమ్మవార్ల (మూడు గుళ్ళు) దేవాలయం వద్ద నుండి శ్రీ ఖిల్లామైసమ్మ అమ్మవారి దేవాలయం వరకు శ్రీమైసమ్మా అమ్మావారి ఫలహారా బండి ఉరేగింపు ఉత్సవం కమిటి సభ్యులు పున్న గణేష్‌నేత, బండి మధు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ దేప సురేఖ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, బిసి నాయకుడు గట్ల రవీంద్ర, నల్లెంకీ ధనరాజ్‌గౌడ్, దేప మహిందర్‌రెడ్డి, బొక్క భూపల్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ శివ, పున్న రమేష్, కామినేని శ్రీకాంత్, శ్రీకాంత్‌రెడ్డి నాయకులు, పాల్గొన్నారు.

### విద్యుత్ చట్ట సవరణ బిల్లు 2022కు వ్యతిరేకంగా

# టిఎస్‌పిఈజెఎసి ఆధ్వర్యంలో మహాధర్నా

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** సమాజానికి వెలుగులు పంచుతున్న విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు, రైతులకు తీరని నష్టం జరుగుతుందని టిఎస్‌పీఈజెఎసి జిల్లా చైర్మన్ వీరభద్రయ్య అన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు 2022కు వ్యతిరేకంగా ఎన్‌సిసిఓఈఈఈ అదేశాల మేరకు టిఎస్‌పిఈజెఎసి జిల్లా కమిటీ అధ్వర్యంలో విధులు బహిష్కరించి జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ ఎదుట మహాధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా టిఎస్‌పిఈజెఎసి జిల్లా చైర్మన్ వీరభద్రయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లు 2022ను పార్లమెంటులో ప్రవేశపెట్టాలని నిర్ణయించడం సరికాదన్నారు.విద్యుత్ బిల్లుతో విద్యుత్ సంస్థలు కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోతాయన్నారు. విద్యుత్ రంగంలో ప్రైవేటు కంపెనీల దోపిడి అరికట్టాలన్నారు. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేయడం సరికాదన్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీనాయకులు హుస్సేన్, పాండరి, గంగాధర్, చంద్రారెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిజ్జం రవిప్రసాద్, రాంమోహన్, భూపతి తదితరులు పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జీలతో మహా ధర్నా నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

## యోగలింగేశ్వర ఆలయంలో శ్రావణ మాసం పూజలు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ యోగలింగేశ్వర అలయంలో శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేకంగా వేద పండితులతో సహస్రలింగార్చన చేశారు. అలాగే శివునికి లక్ష పుష్పర్చానతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అలయ పూజారి ప్రసాద్‌శర్మపంతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విఆర్‌ఎల సమ్మె

**చిన్నకోడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** విఆర్‌ఎలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 15వ రోజుకు చేరుకుంది. అర్హత కలిగిన విఆర్‌ఎలకు పదోన్నతులు కల్పించాలని, పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చలన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను విరమించమన్నారు.కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షులు అరుట్ల బాలయ్య, విఆర్‌ఎలు జమున, సరిత, శ్రీశైలం, బాలయ్య, దుర్గయ్య, శ్రీనివాస్, మల్లేశం, కృష్ణ, మధు పాల్గొన్నారు.

## ఘనంగా నగర సంకీర్తన భజన ఊరేగింపు



మర్కుక్‌లో నగర సంకీర్తణ నిర్వహిస్తున్న దృశ్యం

**మర్కుక్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):** శ్రావణమాసం ఏకాదశి పురస్కరించుకొని ప్రభాత సమయంలో హరే రామ నామ భజనతో నగర సంకీర్తణ కార్యక్రమం సోమవారం మర్కుక్‌లో నిర్వహించారు. తెల్లవారుజామున భక్తులు హరే రామ హరే రామ రామ రామ హరే హరే భజనలు చేస్తూ గ్రామ పురవీధులగుండా భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాధవశర్మ మాట్లాడుతూ భక్తులు పెద్దసంఖ్యలో నగర సంకీర్తణ భజన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపను పొందగలరని కోరారు. పాండురంగ ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ భవానంద యతీశ్వరులు పాండరిపురం పాండురంగ ఆశ్రమం ద్వారా భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేపట్టారు. శ్రీ భవానంద యతీశ్వరులు చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన కుమారుడు విశ్వనాథ గురుదేవులు భగవత్ సేవా సమాజం స్థాపించి గ్రామ గ్రామానికి భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేశారని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి ఏకాదశి రోజు నగర సంకీర్తణ భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కృష్ణమూర్తి

**జగదేవ్‌పూర్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):** విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కృష్ణమూర్తి అన్నారు. సోమవారం ఇటిక్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలు, పోక్సో చట్టం, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడంవల్ల భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు ఏవిధంగా మోసపోకుండా ఉండాలో వివరించారు. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. అదేవిధంగా షీటీమ్స్ ప్రాముఖ్యతను వివరించి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవసర సమయంలో 100కు కాల్ చేయాలని, అదేవిధంగా ఎవరైనా రోడ్డుపై వెళ్ళేటప్పుడు అవహేళనగా మాట్లాడినా, వేధించినా కమిషనరేట్ వాట్సాప్ నెం.7901100100 నెంబర్‌కు లేదా షీటీమ్స్ వాట్సాప్ నెం.7901640473 నెంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేసినచో వెంటనే రక్షణ కల్పించి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరిపంట వెదసాగుపై మొగ్గు చూపాలి : ఎడిఎ

**గజ్వేల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని రైతులు వరిపంట వెదసాగుపై మొగ్గు చూపాలని ఎడిఎ బాబునాయక్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న దేవేందర్‌రెడ్డి పొలంలో వరిపంట వెదసాగు క్షేత్రప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎడిఎ బాబునాయక్ మాట్లాడుతూ వరిపంట సాగులో వెదసాగు పద్దతిలో 48 గంటలు వరి నానబెట్టి మక్కు పగిలిన వరి విత్తనాలు చల్లాలని, సాధారణ పద్దతిలో 30 కిలోల విత్తనాలు అవసరం అవుతుందని, అదేవిధంగా వెదసాగు విధానంలో ఎకరానికి 12 కిలోల విత్తనాలు సరిపోతాయన్నారు. వెదసాగు విధానంలో ఒక మనిషి ఒక ఎకరానికి గంటలోపు విత్తనాలు వెదజల్లుతారని, సాధారణ పద్దతిలో అయితే ఎకరానికి ఎనిమిది మంది కూలీలు, సుమారు రూ.10వేల ఖర్చు అవుతుందని, వెద సాగు పద్దతి ద్వారా ఖర్చు తక్కువై ఆదాయం ఎక్కువ వస్తుందని, ఎకరానికి 25 నుండి 30 క్వింటాళ్ళ వరకు దిగుబడి వస్తుందన్నారు. రైతులు వెదసాగు పద్దతి ద్వారానే వరిపంట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జేజల వెంకటేశంగౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెదసాగు పద్దతిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎడిఎ బాబునాయక్



మైస విజయ్‌కి నియామకపత్రం అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

## బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడిగా మైస విజయ్

**గజ్వేల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త):** బిజెపి గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడిగా మైస విజయ్‌ని, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడిగా సిరిసిల్ల నవీన్‌కుమార్‌ను నియమించడం జరిగిందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పల మధుసూదన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కార్యకర్తలు పార్టీకి పట్టుకొమ్మలన్నారు. బిజెపి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని, కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బండారు మహేష్, నర్సింహ్మాచారి, ఏగొండ, హన్మంతు, కొల్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు మాదాసు వెంకట్‌గౌడ్**

**రాయపోల్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** 75వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశాల మేరకు, దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు ఆదేశానుసారం జాతీయవాదాన్ని ప్రతి ఒక్కరిలో నింపాలని నేడు ఉదయం 10 గంటలకు తిరంగా యాత్ర నిర్వహించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాయపోల్ మండల కేంద్రం నుండి భూంపల్లి మీదుగా దుబ్బాక వరకు తిరంగా యాత్ర ఉంటుందని, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వెంకట్‌గౌడ్ తెలిపారు.

## వజ్రోత్సవ వేడుకలకు తరలివెళ్లిన ప్రజాప్రతినిధులు



వజ్రోత్సవ వేడుకలకు వెళుతున్న ప్రజాప్రతినిధుల బస్సుకు జెండా ఊపుతున్న జెడ్పి చైర్‌పర్సన్ రోజాశర్మ

**ములుగు, ఆగస్టు 8 (ప్రభాతవార్త):** దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 15 రోజులపాటు ఘనంగా నిర్వహించనున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలకు సిద్దిపేట జిల్లా నుండి కార్పొరేషన్ చైర్మన్‌లు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు,మున్సిపల్ చైర్మన్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు తరలివెళ్తున్న క్రమంలో ములుగు రైతువేదిక వద్ద జెడ్పి చైర్‌పర్సన్ రోజాశర్మ జెండాఊపి బస్సుయాత్రను ప్రారంభించారు.

## విఆర్‌ఎల సమ్మెకు ముదిరాజ్ సంఘం మద్దతు

**నర్సాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 15 రోజులుగా నిరహార దీక్షలు, సమ్మె చేస్తున్న విఆర్‌ఏలకు ముదిరాజ్ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షుడు మన్నె దిగంబర్‌రావు, మాజీ సర్పంచ్ హెచ్ వెంకటరమణరావుతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు విఆర్‌ఏల దీక్షకు సంఘీభావం తెలిపి నిరహార దీక్ష శిబిరంలో కూర్చున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో వెట్టి చాకిరి పనులు చేస్తు గ్రామ ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న విఆర్‌ఏల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. గత 15 రోజులుగా నిరమార దీక్షలు సమ్మె చేస్తున్నా వారి సమస్యలు పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు విఆర్‌ఏల సమస్యలు సాధించే వరకు ముదిరాజ్ ల సంఘం తమ సంపూర్ణ మద్దతు పలికి పోరాటాల్లో పాల్గొంటామని వారు ధీమాను ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు మన్నె దిగంబర్‌రావు, నర్సాపూర్ మాజీ సర్పంచ్ హెచ్ వెంకటరమణరావు లతో పాటు పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి సన్మానం

**నర్సాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంజాతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేశ్‌ను సోమవారం గమ్యం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా శాలూవాతో ఘనంగా సన్మానించారు. రంజా తండాలోని ప్రాథమిక పాఠశాలో 5 వతరగతి చదివిన విద్యార్థులు ఎక్కువ శాతం గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల నుండి ఎక్కువ శాతం విద్యార్థులను గురుకుల పాఠశాలకు ఎంపిక కావడానికి కృషి చేసినందుకుగాను ప్రధానోపాధ్యాయుడు గణేశ్‌ను గమ్యం స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో సర్టిఫికెట్‌ను అందించి గమ్యం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి శాలూవాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఎంఇఓ బుచ్యానాయక్, గమ్యం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవి, రాంచందర్, చిన్న, అప్పలనాయుడు, రాజు,.బాల్‌సింగ్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు గణేశ్‌ను సన్మానిస్తున్న సురేందర్‌రెడ్డి తదితరులు



తుర్కవాని కుంటలో మొక్కలు నాటుతున్న దృశ్యం

## ఆదర్శ గ్రామ పంచాయతీగా ఎంపిక కాబోతున్న ఏదుల్లాపూర్

**-సెహగల్ స్వచ్ఛంద సంస్థ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ సలాఉద్దీన్**

**శివ్వంపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఏదుల్లాపూర్ గ్రామం ఆదర్శవంత గ్రామ పంచాయతీగా ఎంపిక కాబోతుందని సెహగల్ స్వచ్ఛంద సంస్థ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ సలాఉద్దీన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఏదుల్లాపూర్ గ్రామంలో సోమవారం సెహగల్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాటర్ కమిటీ గ్రామస్థులతో కలిసి పలు అభివృద్ధి పనులు, మహిళా సాధికారత, నీటి సంరక్షణ, ఉత్తమ వ్యవసాయ విధానాలపైనా, చెరువు పూడిక తీత, మాసానికుంట వద్ద నిర్మించతలపెట్టిన చెక్‌డ్యాంపైనా చర్చించారు. అనంతరం ఏదుల్లాపూర్ గ్రామ శివారులోని తుర్కవానికుంటలో సర్పంచి కీర్తన హనుమంతరావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుర్కవానికుంటను తమ సంస్థ తరపున సుందరీకరణ పనులకు శ్రీకారం చుడతామన్నారు. కట్టకు ఇరువైపులా రాతి కట్టడం పనులు, అలాగే కట్టపై ఎల్లప్పుడూ ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా కట్టపై కొబ్బరి, జామ, నిమ్మ మొక్కలతో పాటు పలు రకాల మొక్కలను నాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో కేహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర భట్టాచార్య, ఉప సర్పంచి కల్లూరి పాండురంగం, సెహగల్ యూజీఏ కోఆర్డినేటర్ స్వాతి, లీడ్ ప్రోగ్రాం అసిస్టెంట్ వేమ్ నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ లావణ్య, సిబ్బంది విజయ్, సంపత్, మాజీ సర్పంచి సునందరెడ్డి, మ్యాకల యాదిరెడ్డి, భూరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** వీఆర్‌ఏల హామీల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వీఆర్‌ఏల మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్ డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయాలని వీఆర్‌ఏలు తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 15వ రోజుకు చేరింది. తమకు ఇచ్చిన హామిలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పోచయ్య, బాబు, అనిల్, యాదగిరి, లక్ష్మణ్, వేణు, ఆనంద్, నారాయణ, సత్తయ్య, నర్సింలు, వేణు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు

**రామాయంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** పట్టణంలోని శుభం ఇండస్ట్రీలో ఆదివారం 1978 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు కలిసి ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం ఎంతగానో అలరించింది. ఉన్నత చదువులు, ఉద్యోగాలతో ఆయా ప్రాంతాలలో స్థిరపడిన ఆనాటి విద్యార్థులు ప్రస్తుతం రిటైర్ అయిన దశలో, నాలుగు దశాబ్దాల తర్వాత ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.44 సంవత్సరాల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ సమావేశానికి ఎక్కువ మంది జీవిత భాగస్వాములతో కలిసి వచ్చారు. వీరిలో ఒకరిద్దరు మినహా దాదాపు అందరూ రిటైర్ అయ్యారు. తొలుత తమకు భౌతికంగా దూరమైన ఆనాటి మిత్రులు నరేందర్, ఈశ్వరయ్య, అశోక్‌ల ఆత్మశాంతికి వారు కొద్ది నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాజానికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయడానికిగాను ఒక కమిటీని సభ్యులందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా పోచమ్మల వీరేశం, గంగం వెంకటేశం, టి మధు, రాంరెడ్డి, లక్ష్మణా చారి, సలహాదారునిగా దోర్బల బాలశేఖరశర్మ ఎన్నికయ్యారు. కాగా, తమ జీవిత భాగస్వాములతో కలిసి హాజరైన వారిలో కమిటీ సభ్యులతో సహా రాధారాణి, రమణ, విశ్వనాథం, ఆర్ రాములు, సయ్యద్ అహ్మద్ ఉన్నారు.

## పెన్షన్లు మంజూరు చేయాలి



సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

**కొల్చారం, ఆగస్టు 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతంతో పాటు పలు గ్రామాలకు చెందిన సుమారు 50 మంది బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో నూతన పెన్షన్లు మంజూరు చేయాలంటూ ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ విఠల్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఆన్‌లైన్ చేసుకున్నా పెన్షన్లు రావడం లేదని వాపోయారు. కొత్తగా పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించి వెంటనే నూతన పెన్షన్లను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వృద్ధులు తదితరులు ఉన్నారు.

## బిఎస్‌పి నాయకుల సంబరాలు

**బెజ్జంకి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** బహుజనుల నాయకుడు డా॥అర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అని బిఎస్‌పి మండల కన్వీనర్ లింగాల శ్రీనివాస్ అన్నారు. డా॥ ప్రవీణ్‌కుమార్ అత్యున్నతమైన పదవిని వదిలి బహుజనుల శ్రేయస్సు కోసం బిఎస్‌పిలో చేరి ఏడాది పూర్తి కావడంతో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా కో-అర్డినేటర్ ఉప్పులేటీ బాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు, తోటపల్లి సెక్టార్ అధ్యక్షులు రాజు, బెజ్జంకి సెక్టార్ అధ్యక్షులు బొడపట్ల కుమార్, ప్రధాన కార్యదర్శి లింగాల శంకర్‌బాబు,రేగులపల్లి సెక్టార్ ప్రధాన కార్యదర్శి నిశాని సురేష్, ముత్తన్నపేట గ్రామ కన్వీనర్ శామ్యూల్, సీనియర్ నాయకులు మాతంగి రవి, బొడపట్ల మధు, కొంకటి రవి, జేరిపోతుల రాములు, కొంకటి రాజు, లింగాల శ్రీనివాస్, కర్రావుల రాజనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు జరుపుతున్న బిఎస్‌పి నాయకులు

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



**చౌడపూర్ ఆగస్టు8,ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో పండుగ సాయన్న 131వ జయంతి సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను జరిపారు.పండుగ సాయన్న చిత్రపటానికి నివాళులర్పించి,బీదవారికి సాయన్న చేసిన సేవలను స్మరించుకున్నారు.ముదిరాజ్ యువకులు ఊరేగింపు నిర్వహించి స్వీట్లు పంచిపెట్టారు.కార్యక్రమంలో హనుమంత్ ముదిరాజ్, సాయి ముదిరాజ్,కళ్యాణ్,రవి,సుధీర్,లింగం,కేశవులు,సంగమేష్,మొగులయ్య ,నర్సిలు,హనుమంత్,శ్రీను,రమేష్,శంకర్,రాజశేఖర్,మహేష్,పాల్గొన్నారు.

## బిఎస్పి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**మొయినాబాద్ ఆగస్టు 8, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని ఆదివారం సాయంత్రం భారీగా ర్యాలి నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలను కలుపుకోని బిఎస్పి నినాదాలతో పల్లే పల్లేకు బిఎస్పి ప్రగతి భవన్‌కు ఆర్ఎస్పి అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బిఎస్పి రాష్ట్ర నాయకులు, చేవెళ్ల అసెంబ్లి అధ్యక్షుడు రాజమహేంద్ర వర్మ హజరయ్యారు, జెండాను ఊపి బైక్ ర్యాలిని హిమయత్‌నగర్ అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభించారు, అక్కడ నుండి మండలంలోని పలుగ్రామాల్లో బిఎస్పి ర్యాలి నిర్వహించారు, ఈ సందర్భంగా చేవెళ్ల ప్రభుచరణ్ మాట్లాడుతూ... కార్పోరెట్ సంస్థలకు కోమ్ము కాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పడానికి అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో విద్యా, వైద్యం అదోగతి పాలుచేశారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిరుద్యోగుల మీద ఏ మాత్రం సోయిలేదని దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసి టాక్స్‌ల పేరుతో పేద ప్రజల రక్తం తాగుతున్న, నిరంకుష ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి యువకులు ముందుకు రావాలని, బిఎస్పి, డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా నిలవాలని కోరారు. తిరిగి ర్యాలిని అంబేద్కర్ చౌరస్తాలో ముగించారు.కార్యక్రమంలో విక్రమ్ రాయ్, కాంతారాజు, శాంతి కుమార్, కేత్తిరెడ్డిపల్లి సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ భాస్కర్ పాల్గోన్నారు,

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి ఆగస్టు8,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్రాయ్ పల్లి గ్రామానికి చెందిన రాచలపల్లి రామచంద్రయ్య మరణించడంతో విషయం తెలసుకున్న సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయంగా 3వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీఆర్ ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,వార్డు సభ్యులు యాదయ్య,రాచలపల్లి జంగయ్య,సుల్తాన్,రాములు,రవి,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో :** ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం నాయకుడు రాచాలపల్లి రాజు ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ 3వేల రూపాయ లను ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అంబాజీ ,ఉప సర్పంచ్ అజీజ్,సింగల్ విండో మాజీ డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్,రాజు,బాలయ్య, రాజు,కుమార్,జంగయ్య,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో పీర్లకోటం ముఖద్వారా నిర్మాణం



సొంత నిధులతో పీర్లకోటం ముఖద్వారా నిర్మాణం చేసిన సర్పంచ్

**కొత్తూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :**
కులమతాలకతీతంగా ఘనంగా నిర్వహించుకునే పండుగ పీర్ల పండుగ పీర్ల కోటం ముఖద్వారానికి సరైన జాలి లేకపోవడంతో పీర్లకు పూజించే సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గ్రామ సర్పంచ్ వసుంధరమ్మ తన కుమారుడు మామిడి సిద్ధార్ధ రెడ్డి సహాయంతో మనహృదయంతో తన సొంత నిధులు రూ.50వేలతో ముఖ ద్వారాన్ని ఇనుప కడ్డీలతో జాలిని నిర్మించారు. అనంతరం సిద్దార్ధ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామాన్ని అన్ని హంగులతో అభివృద్ది పరిచేందుకు తను ఎప్పుడు కట్టుబడి ఉన్నాన్నారు. అదేవిధంగా కులమతాలకతీతంగా అందరూ సమానమేనన్న భావంతో ముస్లిం సోదరులు జరుపుకునే మొహరం పండుగ సందర్భంగా అందరూ పూజించే పీర్ల కోటం ముఖద్వారంకు సరైన నిర్మాణం లేకపోవడంతో చెత్తాచెదారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈసమాచారం తన దృష్టికి రావడంతో రూ.50వేలు సొంత ఖర్చులతో ఇనుప ద్వారాము (గేట్) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో సంవత్సరానికి ఒకసారి కులమతాలకతీతంగా ఘనంగా జరుపుకునే పండుగ మొహ రం అందువల్ల పీర్లు న నిలబెట్టే స్థలం గేట్లు లేని ఎడల గేట్లు నిర్మించడం జరిగిందన్నారు.

## రక్షిత కౌలుదారుల భూపోరాట సమన్వయ కమిటీ ఎన్నిక

**యాచారం, ఆగస్టు 8 ప్రభాతవార్త**
మండలంలోని తాటిపర్తి, కుర్మిద్ద సింగారం, నంది వనపర్తి గ్రామాల రక్షిత కౌలుదారుల భూ పోరాట సమన్వయ కమిటీని సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దూస రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి. అంజయ్య, అధ్యక్షులుగా దండే రాములు, ప్రధాన కార్యదర్శిగా జె. రాములు, సహాయ కార్యదర్శులుగా టి. అశోక్, మహేష్, రాజిరెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా జ్యోతి, కృష్ణ, సంజీవ, మల్లేష్, కోశాధికారిగా సిహెచ్. బుగ్గరాములు, సలహాదారులుగా దండే నర్సింహ, కేశవరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ తరతరాల నుండి సాగు చేసుకుంటున్న రక్షిత కౌలుదారులకు వెంటనే పట్టాలు చేసి నూతన పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పట్టాలు ఇచ్చేంత వరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేయడానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంపై త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలుస్తామని, ఆ తరువాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జె. సంజీవ, శ్రీరాములు, శేఖర్, యాదయ్య, అంజయ్య, దూస యాదమ్మ, ముత్యాలు, యాదయ్య, శ్రీరాములు, జంగయ్య, చెన్నయ్య, రాజు, గణేష్, చిట్టిమల్ల రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



రక్షిత కౌలుదారుల భూపోరాట సమన్వయ కమిటీ ఎన్నిక దృశ్యం

# స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలకు తరలివెళ్లిన చైర్‌పర్సన్



స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న జడ్పీటీసీలు

**కొత్తూర్ మండలంలో**

**కొత్తూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** రెండువారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలకు రాష్ట్ర సీఎం కేసీఆర్ ఆదేశించడం జరిగింది. దీంతో సోమవారం నుంచి భారత స్వతంత్ర్య వజ్రోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. 15రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగాసాగే ఈ ఉత్సవాలను హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా సోమవారం ఉదయం 11:30గంటలకు సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈకార్యక్రమానికి కొత్తూరు పురపాలక చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు సీఎం కేసీఆర్ సోమవారం ఉదయం హెచ్ఐసీసీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈకార్యక్రమానికి బయలద్రేరిన వారిలో మేయర్ హార్ధిక, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు విజయలక్ష్మి, రేఖ యాదగిరి, స్రవంతి తదితరులు ఉన్నారు.

**యాచారం జడ్పిటిసి ఆధ్వర్యంలో**

**యాచారం, ఆగస్టు 8 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం హైద్రాబాద్ మాదాపూర్ హెచ్ఐసిసిలో జరిగిన కార్యక్రమంలో యచారం జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సన్నద్ధం కావాలని సూచించారు. వేడుకల్లో అందరు భాగస్వాములై వేడుకలను విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటే విధంగా జరపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల జడ్పీటీసిలు పాల్గొన్నారు.

**శంషాబాద్ జడ్పిటిసి ఆధ్వర్యంలో**

**శంషాబాద్ ఆగస్టు8,ప్రభాతవార్త :** భారతదేశ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ శంషాబాద్ జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ సూచించారు.సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించిన వజ్రోత్సవ వేడుకల అనంతరం తన్వి రాజు మాట్లాడుతూ..ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నమని తెలిపారు.నేటితరం ప్రజలు స్వాతంత్ర పోరాటం గురించి తెలుసుకోలేకపోతున్నారని స్వాతంత్ర ఉద్యమ గాథలను ప్రాణాలను త్యాగం చేసిన వారి ధీరోదాత్తతను నేటి తరం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉన్నదని తన్వి రాజు పేర్కొన్నారు. స్వతంత్రానికి పూర్వం అనుభవించిన కష్టాలు బానిసత్వం గురించి నేటి తరం వారికి తెలిస్తేనే వారిలో దేశభక్తి భావన దేశం అంటే గౌరవం పెరుగుతుందని ఆమె సూచించారు.

# కొనసాగుతున్న వీఆర్ఏ సమ్మె



సమ్మెలో పాల్గొన్న వీర్లపల్లి శంకర్



సమ్మెలో పాల్గొన్న వీఆర్ఎలు



సమ్మె చేస్తున్న వీఆర్ఏలు

**కొత్తూర్ మండలంలో**

**కొత్తూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న వీఆర్ఏలు సోమవారంతో 15వ రోజు సమ్మెకు చేరింది. సమ్మెకు మద్దతు తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు వీర్లపల్లి శంకర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీరమోని దేవేందర్‌ముదిరాజ్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వీఆర్ఏల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణ, చేగురు శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి ప్రవీణ్‌రెదడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నరసింహ్మా, తిమ్మాపూర్, ఆంజనేయులు, శ్రీను, నవీన్, కృష్ణ,కొత్తూర్ మండల వీఆర్ఏల అధ్యక్షులు హరినాథ్, భాస్కర్, భాను, శేఖర్, బాబయ్య, గోపాల్, సుజాత, అపర్ణ, స్వప్న, రాంచెంద్రయ్య, ముత్యాలు, యాదయ్య, నారాయణ ఉన్నారు.

**మాడ్గుల మండలంలో**

**మాడ్గుల,ఆగస్టు8,ప్రభాతవార్త:-** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్‌రావు గ్రామ రెవెన్యూ సహాయకులకు ఇచ్చిన హామీలను,న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఎలు చేప్పటిన నీరసన దీక్ష కొనసాగుతుంది.సోమవారం మాడ్గుల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్ రావు పలు సందర్భలలో విఆర్ఎకు ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విఆర్ఏలు మండల అధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, శివకుమార్, యాదయ్య, రాజు, జంగయ్య,విజయ,సుహాసిని,లావన్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సంఘం మండల అధ్యక్షుడు పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం షాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించినటువంటి వీఆర్ఏల పే స్కేల్ జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. అలాగే ఉద్యోగ భద్రతకు సంబంధించిన పదవి విరమణ తర్వాత పెన్షన్ 55 సంవత్సరాల పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. అంతేకాకుండా అర్హత కలిగిన వారికి వీఆర్‌వోలుగా పదోన్నతులు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్ఏలు రాములు, నిరంజన్, మల్లేష్, హరీష్, సుధాకర్, అలవేలు, శేఖర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

### గ్రామదేవత విగ్రహ ప్రతిష్టాపనోత్సవాన్ని విజయవంతం చేయాలి: తీగల

సరూర్‌నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని మీర్‌పేట్ గ్రామంలో పునర్నిర్మాణం జరుగుతున్న పురాతనమైన పోచమ్మ ఆలయంలో ఈ నెల 11 నుండి 14వ తేదీ వరకు జరిగే అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు, బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం మాజీ ఎమ్మెల్యే, గ్రామ పెద్దలు తీగల కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ కార్యక్రమాలను రాజకీయాలకతీతంగా అందరూ విజయవంతం చేయాలని ఆయన గ్రామ నాయకులకు సూచించారు. అనంతరం తీగల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, తీగల మాధవి సాయినాథ్‌రెడ్డి, ఉయ్యాల నవీన్‌గౌడ్, కీసర హరినాథ్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్యగౌడ్, హనుమంతరావు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుండి మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పాదయాత్రలు

సరూర్‌నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఏఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గంలో 75 కిలోమీటర్ల మేర 75 మందితో కాంగ్రెస్ పాదయాత్రలు నిర్వహిస్తున్నదని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తెలిపారు. సోమవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబావి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి తదితరులతో పాదయాత్రల విజయవంతం కోసం చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9న కందుకూరు మండలంలో, 10న మహేశ్వరం మండలంలో, 11న తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీల్లో, 12న బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో, 13న మీర్‌పేట్ కార్పొరేషన్‌లో, 14న సరూర్‌నగర్, ఆర్‌కెపురం డివిజన్లలో జరిగే పాదయాత్రలను కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, నేనావత్ బాలు నాయక్, బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు పాల్గొన్నారు.

### మీర్‌పేట్‌లో తల్లిపాల వారోత్సవాలు

సరూర్‌నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 27వ డివిజన్ సిర్లాహిల్స్ అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు, గర్భిణీలకు సీమంత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యతను ప్రతి మహిళ తెలుసుకోవాలని కోరారు. స్థానిక అంగన్‌వాడి కేంద్రంలో మహిళల బరువు కొలిచే వెయిట్ మిషన్ కోసం ఆయన విరాళం అందజేశారు. అంగన్‌వాడి టీచర్ అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం బాలమణి, పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై ఎంసిపిఐయు పోరాటం: కామ్రేడ్ పురుషోత్తం

సరూర్‌నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని ఎంసిపిఐయు (మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా-యునైటెడ్) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం అన్నారు. బాలాపూర్ మండలంలోని కుర్మల్‌గూడలోనున్న జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు బి. సుజాత అధ్యక్షతన ఎంసిపిఐయు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పురుషోత్తం పార్టీ చేపట్టే కార్యక్రమాలను వివరించి దిశానిర్దేశనం చేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలన వల్ల సామాన్యుల బతుకులు భారంగా మారాయనీ అంతే కాకుండా పాఠశాలలు ప్రారంభమైనా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్, బస్సు ఛార్జీల పెరుగుదలతో ప్రజలు, ఉద్యోగాలు రాక నిరుద్యోగులు, డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు గాక నిరుపేదలు అల్లాడుతున్నారని ఆయన వివరించారు. ఈ సమస్యలపై పార్టీ పోరాటాలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

### విద్యార్థులకు మంచి అవకాశాన్ని కల్పిస్తోంది

నాగారం ఆగస్టు8,ప్రభాతవార్త : మొదటిసారిగా అమెజాన్‌లో ఒక రోజు కార్యక్రమాన్ని ప్రకటించింది.ఇందులో ఎంపిక చేసిన ఇద్దరు బిజినెస్ స్కూల్ విద్యార్థులు అమెజాన్ ఏపిఏసి,ఎంఈఎన్ఏ ,ఎల్ఏటిఏఎం వినియోగదారుల సేవల విభాగం మరియు కస్టమర్స్ ఫుల్‌ఫిల్‌మెంట్ ఆపరేషన్స్ విభాగం ఉపాధ్యక్షుడు అఖిల్ సక్సేనా పనితీరును చేరువగా గమనించే అవకాశాన్ని సంస్థ కల్పిస్తోంది.వివిధ వ్యాపార సమావేశాలు,అమెజాన్ ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాన్ని సందర్శించడం ద్వారా అమెజాన్‌లో వినూత్నమైన సమ్మిళిత కార్యాలయ సంస్కృతి గురించి విద్యార్థులు ఫస్ట్ హ్యాండ్ అనుభవాన్ని పొందేందుకు ఈ ప్రయత్నం అనుమతిస్తుంది.

## ఎంసిపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్

-సిఎం కెసిఆర్ దత్తత గ్రామంతో భవన నిర్మాణం పూర్తి
-త్వరలోనే ప్రారంభం



మూడుచింతలపల్లిలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్,పాల్గొన్న వైద్యులు, తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**
సిఎం కెసిఆర్ దత్తత తీసుకున్న మూడుచింతలపల్లి మండల కేంద్రంలో నిర్మించిన కెవిఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నూతన భవనాన్ని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. సోమవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ఆ తరువాత ఆరోగ్యకేంద్రం కోసం నూతన భవనం నిర్మించినందున ఆ భవనంలోని అన్ని విభాగాలను పర్య టించి పరిశీలించారు. ఆ భవనంలో అన్ని విభాగాల గదుల నిర్మాణాలు పూర్తి జరిగింది. అయితే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. నీటి సౌకర్యం కల్పించారు. ప్రహరీగోడ, గేట్ ఏర్పాటు వెంటనే నిర్మాణం జరగాల్సి ఉన్నట్లు గుర్తించారు.డిఎంఅండ్‌హెచ్ఓ వెంట స్థానిక డాక్టర్, పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అయితే త్వరలో మూడుచింతలపల్లిలో నిర్మించిన ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంను రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు, మంత్రి మల్లారెడ్డిలు విచ్చేసి ప్రారంభించటం జరుగుతుందని సమాచారం. అయితే ఈ నేపథ్యంలో నిర్మించిన ఆరోగ్యకేంద్రం నూతన భవనంను ఏర్పాట్లను ఆయన పరిశీలించినట్లు సమాచారం.

### మీర్‌పేట్‌లో ఆజాదీకా అమృతోత్సవ్ క్రీడా పోటీలు

సరూర్‌నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త: క్రీడలతో బాలల వికాసం జరుగుతుందని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా డివిజన్‌లోని చిన్నారులకు కార్పొరేటర్ ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడా పోటీలను, వ్యాసరచనలు పోటీలు నిర్వహించారు.

### జగన్నాథంను కలిసిన టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్



మంద జగన్నాథంను సన్మానిస్తున్న టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి ఆగస్టు8,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఢిల్లీలో ప్రత్యేక అధికార ప్రతినిధి (మంత్రి) హోదాగా నియమితులైన మంద జగన్నాథంను టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఆయనను కలిసి వారిలో ఢీల్లి కృష్ణయ్య,మహేష్ నేత,తదితరులు ఉన్నారు.

### ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్ఐ



మాట్లాడుతున్న ఎస్ఐ రవూఫ్

**పెద్దేముల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
ఒక్క సీసీ కెమేరా వంద మంది పోలీసులతో సమానమని, అందుకు ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని పెద్దేముల్ ఎస్ఐ రవూఫ్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దేముల్, మంబా పూర్ గ్రామాలలో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవూఫ్ మాట్లాడుతూ బాల కార్మీకులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహలను ప్రోత్సహించడం చట్టారిత్యా నేరమని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన 100 కాల్ డయల్ చేయాలని సూచించారు. సీసీ కేమేరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోకరమని, వాటి పుటేజిల ద్వారా కేసులు నమోదు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ : రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త : మహిళలు అర్థికంగా, సామాజికంగా రాణించేందుకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని మధురా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చిలుకానగర్ డివిజన్‌లో మధురా ట్రస్ట్ ఆధ్వర్యంలో కరిపే సంతోష్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. మహిళ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రంలో అందిస్తున్న సదుపాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొంపల్లి బాలరాజు, పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that my client Dr. JAKKULA BHASKAR has entered into an agreement of sale with Smt. POREDDY NARMADA, W/o. POREDDY VENKAT REDDY, for purchase of Plot bearing No.17, admeasuring 214 Sq.yards or its equivalent to 178.93 Sq.Mtrs., in Survey No. 226/Ç2/á, situated at "Sri Venkateshwara Colony" Mangalpally Village, Ibrahimpatnam Revenue Mandal, under Adibatla Municipality, Ranga Reddy District, Telangana State, for a valuable sale consideration. In case any person or persons have any right or interest in the above said property or have any objections for sale of the above said property shall lodge their protest to the undersigned within (Seven) 7 days from the date of publication of this notice with all relevant documents in support of their claim falling which my client complete the sale transaction and objections, claims received thereafter will not be entertained.

**K.V.Kondal Rao**
Advocate
Plot No. 25, Flat No. 201, 2nd Floor, Sudarshan Enclave, Road No.13, Alakapuri Colony, S.R.K. Puram, Saroornagar (M), Hyderabad, R.R. Dist. - 500102
**Cell : 8125901138**

**PUBLIC NOTICE**

The general public are hereby informed that my client Dr. JAKKULA BHASKAR has entered into an agreement of sale with Smt. PULIVARTHI SRILATHA, W/o. PULIVARTHI MADHAVA RAO, for purchase of Plot bearing No.15, admeasuring 214 Sq.yards or its equivalent to 178.93Sq.Mtrs., in Survey No. 226/Ç2/á, situated at "Sri Venkateshwara Colony" Mangalpally Village, Ibrahimpatnam Revenue Mandal, under Adibatla Municipality, Ranga Reddy District, Telangana State, for a valuable sale consideration. In case any person or persons have any right or interest in the above said property or have any objections for sale of the above said property shall lodge their protest to the undersigned within (Seven) 7 days from the date of publication of this notice with all relevant documents in support of their claim falling which my client complete the sale transaction and objections, claims received thereafter will not be entertained.

**K.V.Kondal Rao**
Advocate
Plot No. 25, Flat No. 201, 2nd Floor, Sudarshan Enclave, Road No.13, Alakapuri Colony, S.R.K. Puram, Saroornagar (M), Hyderabad, R.R. Dist. - 500102
**Cell : 8125901138**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my Client Smt.Mudavath Rajitha Devi W/o M.Amar Singh, R/o. flat no.502, 5th floor, north east elegence, plot no 106, Cyber village-2, Near Vignan College, Miyapur, Thirumalagiri, Hyderabad-49, T.S. is intending to enter in to an Agreement of sale with Smt.Assanagari Vanaja W/o Sri.A.Linga Reddy, R/o.H.No.1-2-29/4/A, Near Bhaskar Model High School. Nandamurinagar Hyderna gar, Kukatpally, Hyderabad to purchase the Plot No.26, admeasuring 205 Sq.yards or equivalent to 171.40 Sq.Mtrs., in Survey Nos.117 and 117/, layout named as "First County", in Director of Town and Country Planning (DTCP) approved layout vide L.P.No.70/2007/H, Situated at DUBBACHERLA VILLAGE and Gram Panchayat, MAHESHWARAM MANDAL, RANGA REDDY DISTRICT with the boundaries North - Plot No.25, South - Plot No.27, East - Neighbours Land, West - 33" Wide Road and my client also paid token advance to his above vendor. If any person or persons having any sort of objections, claims, rights, title or interest of whatsoever in nature in respect of the above property, than they shall contact the undersigned along with all relevant/authenticated documents relating to their claims, within (7) days from the date of publication of this notice, thereafter my client shall proceed and complete the sale transaction and any claims or objections received thereafter shall be deemed to have been waived.

**Sd/- B.Chandra shekar**
**K.Radhika**
**Advocates**
Office: 1-9-18/2/5, Ramnagar, Hyderabad.**Cell: 9948630003**

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**చౌడపూర్ ఆగస్టు8,ప్రభాతవార్త :**
ప్రస్తుతం డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని,దోమల నివారణ చర్యలు తీసుకోవాలని ఎంపిహెచ్ఈఓ రాములు అన్నారు.సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో డిఎంఓ విజయ కుమార్ ,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు దోమల నివారణకు డిడిటి మందును పిచికారి చేయించి,విద్యార్థుల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.అదే విధంగా కొత్తపల్లి గ్రామంలో డెంగు వ్యాధి బారిన పడ్డ వారి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిల్వ ఉండకుండా చూడాలని వైద్య సిబ్బంది తెలియజేశారు.గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న వారి రక్త నమూనాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ శరభ లింగం,రమణ,ఏఎన్ఎం పుష్పలత, ఆశావర్కర్లు,కలమ్మ,నర్సి ంగమ్మ,అంజమ్మ,పార్వతమ్మ,నూర్జహా,వెంకటేష్,కేశవులు,పాల్గొన్నారు.

## అభయహస్తం డబ్బులను చెల్లించాలని ఎంపిడివోకు వినతి



ఎంపిడివోకు వినతిపత్రం అందజేస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

**యాచారం, ఆగస్టు 8 ప్రభాతవార్త**
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డ్వాక్రా సంఘాల మహిళలు అభయహస్తం పథకం కింద జమ చేసుకున్న మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ సోమవారం ఎంపిడివోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళా సంఘాల భాద్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో అభయహస్తం కింద డబ్బులు జమ చేశామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తరువాత అభయహస్తం ఫించన్ రద్దు చేశారన్నారు. పొదుపు చేసిన అభయహస్తం డబ్బులను వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ నేటికీ ఖాతాల్లో జమ చేయలేదన్నారు. అభయహస్తం డబ్బులు లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి వడ్డీతో సహా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ, పుష్ప, శోభ, రజియాబేగం, సాలమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణ భూమిపూజ



మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణ భూమిపూజలో పాల్గొన్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రెముల గ్రామంలో సోమవారం శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల అందరి సహకారంతో అమ్మవారి దేవాలయ నిర్మాణానికి పూనుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు చామకూర భద్రారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, ఎంపీటీసీ బోడ్డు వినోద, కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు ఆంజనేయులు, ఎరుకల దుర్గారాజు గౌడ్, కట్ట బార్గవి, యు. సునీత, జి. బాస్కర్, పి. బాబు, జువ్వ స్వామి, మాటూరి సుష్మ, జి. లక్ష్మి, మాజీ సర్పంచ్ ఓరుగంటి కవిత, టీఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, ఎం. సంజీవ రెడ్డి, ఎం. సంతోశ్ కుమార్, మాటూరి రవికుమార్, కోళ్ల యాదగిరి జి. మన్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెడికల్ కిట్స్ పంపిణీ



విద్యార్థులకు మెడికల్ కిట్స్ అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి ఆగస్టు8,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి జడ్పిహెచ్ఎస్ ,వెంకట్రావ్‌పేట యుపిఎస్ పాఠశాలలో సోమవారం పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ అవేకనింగ్,హ్యూమన్ రైట్స్ క్లబ్ జిల్లా కో ఆర్డినేటర్ కొమ్ము తిరుపతి ఆధ్వర్యంలో కామేశ్వర సాయి ప్రసాద్ జ్ఞాపకార్థం బోస్కో సేవ కేంద్రం డైరెక్టర్ ఫాదర్ శరత్, పార తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ సోడాబత్తిన అంబేద్కర్ వారి సహకారంతో విద్యార్థులకు మెడికల్ కీట్స్‌ను అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అమరుడు కామేశ్వర సాయి ప్రసాద్ తల్లిదండ్రులు న్యాయవాది వి. లక్ష్మణ శర్మ,హైకోర్టు న్యాయవాది జ్యోతి,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి.కృష్ణయ్య,యుపిఎస్ ఎచ్ఎం డివి రాజలక్ష్మి, రాఘురాములు,డెవిడ్,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ జయమ్మ,వెంకటయ్య,ఎస్ఎంసి చైర్మన్ జి.జంగయ్య,దప్పు మహేష్,బి.వి పార్థు ఉపాధ్యాయులు రాములయ్య,ఎన్.హైమావతి,సిహెచ్ సాయిబాబా,ఎస్ బాలకృష్ణ,బి.శ్రీధర్,లక్ష్మణ్,శ్రీనివాసులు,కె.వెంకటేశ్వరమ్మ,వి.అనురాధ ,హైమాద్,తదితరులు పాల్గొన్నారు

## అవకతవకలకు పాల్పడుతున్న మదనపల్లి కారోబార్‌పై చర్య తీసుకోండి

**శంషాబాద్ ఆగస్టు8,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామ పంచాయతీ కారోబార్ కత్తుల జగన్‌పై చర్యలు తీసుకోవాలని పంచాయతీ సభ్యురాలు కట్ట శోభారాణీ అధికారులకు ఫిర్యాదు చేశారు.గ్రామపంచాయతీలో అనేక అవకతవకలకు పాల్పడుతూ తప్పుడు పత్రాలు సృష్టిస్తున్న కారోబార్ జగన్‌పై చర్య తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల పంచాయతీ అధికారి సంబంధిత అధికారులకు కట్ట శోభారాణి సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో తమకు ప్లాటు ఉన్నదని తమ అవసరాల నిమిత్తం గతంలో సగం ప్లాట్‌ను విక్రయించామని తమ ఆధీనంలోనే ఉన్నదని తెలిపారు.కాగా కారోబార్ జగన్ ఇటీవల గ్రామ పంచాయతీ దృష్టికి కానీ తమ దృష్టికి కానీ తీసుకురాకుండా ఇతరుల పేర్ల మీద అనుమతి పత్రాలు జారీ చేశారని ఫిర్యాదుల పేర్కొన్నారు.మామిడిపల్లి గున్నయ్య అనే వ్యక్తి పేరు మీద గృహ నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు పత్రాలను సృష్టించారని ఈ విషయమై తాను సోమవారం జరిగిన గ్రామసభలో ప్రస్తావించగా తనపై దుర్భాషలాడారని ఆరోపించారు. కారొబార్‌గా ఉద్యోగం చేస్తూ అనేక అవకతవకలకు పాల్పడుతున్న కారోబార్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# స్వాతంత్ర్యం సాధనలో కాంగ్రెస్ ఎనలేని కృషి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్
- నియోజకవర్గంలో నేటి నుంచి 14వ తేది వరకు పాదయాత్ర

**షాద్‌నగర్, ఆగస్టు 8, (ప్రభాతవార్త) :**
స్వతంత్ర్యం ఏర్పాడి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో స్వాతంత్ర సమర యోధుల జ్ఞాపకారం వజ్రోత్సవాలల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న షాద్‌నగర్ నియోజకవర్గ పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ కోరారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో ఉన్న వీ కన్వెన్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ.... భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకోవడంతో నేటి నుంచి 14వ తేది వరకు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్రను నేటి తరానికి తెలియజేస్తామని ఆయన వివరించారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. నియోజకవర్గంలో చేపట్టే పాదయాత్ర మొదటగా చౌదరిగూడ మండలంలోని మల్కాపహాడ్ తండాలో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన వివరించారు. మల్కపహాడ్ తాండ నుంచి నంద్యాతాండ, గాలిగూడ, పెద్దఎల్కిచర్ల, వీరన్నపేట, పద్మారం, ఎల్కగూడ,, లక్ష్మీదేవిపల్లి, చౌదరిగుడా మీదుగా పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,



సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బాబార్‌ఖాన్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు సత్యనారాయణ, నందిగామ మండల అధ్యక్షుడు జంజగ నరసింహ, కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, ఐఎన్టీయూసీ రఘు, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామిగౌడ్, చంద్రపాల్‌రెడ్డి, పర్వతాపూర్ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ అంజియాదవ్, రామస్వామి, రూప్‌సింగ్, బుచ్చన్న, సత్తయ్య, మేకకూడ సర్పంచి పాండురంగారెడ్డి, ఫరూఖ్‌నగర్ మండల ఉపాధ్యక్షుడు సుదర్శన్, జంగయ్యగౌడ్, కొత్తూరు నర్సి ంహులు, మాజీ ఎంపీటీసీ సురేష్, ఎస్సీ సెల్ అంతయ్య, సీతారాం, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నాగి సాయిలు, కొత్తూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతయ్య, శ్రీనునాయక్, సామయ్య, మంకాల శ్రీశైలం, యూత్ కాంగ్రెసన నాయకులు అర్జున్ లక్ష్మణ్, ఢిల్లీ గణేష్, గంటెల శేఖర్, ఆవుల సత్యనారాయణరెడ్డి, దయాకర్, దశరథ్, శ్రీకాంత్, లడ్డు, మురళీ, యాదగిరి, గణేస్ ఖాజా, ఎల్లయ్య, రమేష్, అయూబ్, బుగ్గ శ్రావణ్, మహమ్మద్, కృష్ణ, యాదయ్య, చించోడ్ శ్రీధర్, బుద్ద నరసింహ, ఆంజనేయులు, గుట్ట రాజు, బాలరాజు, అందే శ్రీకాంత్, లింగారెడ్డిగూడ ఆశోక్, నవీన్, శేఖర్, మామిడిపల్లి నవీన్, పద్మారం వెంకటేష్, గంగ ముని సత్తయ్య, మామిడిపల్లి సతీష్, కోస్గి బాలు, మహమ్మద్ అస్మత్, శివ, కుమార్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ రహదారిలో కూరుకుపోయిన డిసిఎం

## -గంటల తరబడి ట్రాఫిక్ జామ్



**శంషాబాద్ ఆగస్టు8,ప్రభాతవార్త :**
హైదరాబాద్,బెంగళూరు జాతీయ రహదారి నుండి శంషాబాద్ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో పైపులైన్ నిర్మాణం కోసం తవ్విన కాలువలో డిసిఎం వాహనం పడిపోవడంతో ఆ రహదారిపై రెండు గంటల పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో ప్రజలు ముఖ్యంగా వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. జాతీయ రహదారి నుండి మున్సిపల్ కార్యాలయానికి పాత పోలీస్ స్టేషను మామిడి షరీఫ్ ,జల్‌పల్లి తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రధానమైన రహదారి ఇదే ఈ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.దాదాపు ఏడాది పాటుగా రోడ్డు పనులను సాగదీస్తున్నారని ఇటీవలనే రోడ్డు నిర్మాణం పూర్తి కాగా పైప్‌లైన్ నిర్మాణం కోసం మళ్లీ రెండు అడుగుల లోతు గుంత తవ్వారు.పైప్‌లైన్ ఏర్పాటు చేసి మట్టి పోసి వదిలేయడంతో అందులో డిసిఎం వాహనం వెనుక చక్రాలు కురుకుపోయాయి.ఓవైపు వరా ్షలు కురుస్తుండడం మరోవైపు అస్తవ్యస్తంగా రోడ్ల వ్యవస్థ ఉండడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నా యి.జాతీయ రహదారి నుండి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు నిర్మా ణం ప్రారంభించి ఏడాది గడుస్తున్న ఒకవైపు మాత్రమే పనులను పూర్తి చేశా రు.మరోవైపు పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఏడాది కాలంగా ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డు నిర్మాణ పనులను నత్త నడక నడ ిపిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు పలుసార్లు మున్సిపల్ అధికారులు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పేదలకు ఇంటి స్థలాలు చూపించండి

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య



వినతి పత్రం అందజేస్తున్న జంగయ్య, తదితరులు

**కొందుర్గు, ఆగస్టు 8, (ప్రభాతవార్త) :**
గత ప్రభుత్వ హయంలో నిరుపేదలకు ఇంటి నిర్మాణాల కోసం స్థలాలను గుర్తించింది నేటి ప్రభుత్వ హయంలో అట్టి భూములు కబ్జాకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ముద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం కొందుర్గు మండల తహసీల్దార్ తౌపిక్ అహ్మద్‌కు ఇతరులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ప్రభుత్వాలు నిరుపేదలకు ఇండ్ల నిర్మాణల కోసం స్థలాలు గుర్తించింది. కానీ ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో అట్టి స్థలాలు కబ్జాలకు గురవుతున్న అధికారులు వాటిని రక్షించాల్సి ంది పోయి వాటిని పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలోని ఏనెగడ్డ సర్వే నెంబర్‌లో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు భూమిని గుర్తించి నిరుపేదల ఇంటి స్థలాల కోసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు రేణుక, చంద్రమ్మ, చిలుకమ్మ, లక్ష్మీ, యాదమ్మ, రేణు, చంద్రమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్యానికి సిఎంఆర్ఎఫ్ సాయం: సంగీత



నిఖితకు సిఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు వైద్య ఖర్చులు చెల్లించి ఆర్థికంగా ఆదుకుంటారని ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు పరిధిలోని బొక్కోనిగూడకు చెందిన బొక్క నిఖితకు సోమవారం రూ.47,000ల సిఎం ఆర్ఎఫ్ చెక్కును ఆమె అందజేశారు. అనారోగ్యంతో నిఖిత ఇటీవల ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికం కావడంతో స్థానిక కౌన్సిలర్ సంగీతా ప్రభాకర్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేస్తున్నారు. ఈమేరకు సిఎంఆర్ఫ్ నుంచి రూ.47,000లు మంజూరు కావడంతో మంత్రి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్, నాయకులతో కలిసి లబ్దిదారు నిఖితకు చెక్కును అందజేశారు. మంత్రి మల్లారెడ్డి ద్వారా మున్సిపాలిటీకి చెందిన చాలా మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ నుంచి చెక్కులు ఇవ్వడంతో వారికి ఆర్థికంగా ప్రయోజనం కల్గిందని కౌన్సిలర్ సంగీతా ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల ఆర్‌బిఎస్ సభ్యులు గడిల రామచం ద్రారెడ్డి, మైసమ్మగుట్ట ఆలయ డైరక్టర్ బొక్క జంగారెడ్డి, మాజీ వార్డుసభ్యులు దూసరి బాల్‌రాజ్‌గౌడ్, డోల వెంకటేశ్వరరావు, నాయకులు బొక్క సుధాకర్‌రెడ్డి, బొక్క నర్సి ంహ్మారెడ్డి, బొక్క జైపాల్‌రెడ్డి, కట్టలక్ష్మారెడ్డి, సురేశ్‌రెడ్డి, చందుపట్ల జంగారెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన విఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలి



విఆర్ఏలకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**
అర్హులైన విఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ లొంకనర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరుకుంది. ఇట్టి నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నాయకులు లొంక నర్సిములు, న్యాయవాది ఎల్లారెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులుగా విఆర్ఏలు నిరవధిక సమ్మె చేపట్టిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లి సాక్షిగా ప్రకటించిన విఆర్ఏల పేస్కేలు జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విఆర్ఏలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఏల సంఘం అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యాక్షుడు వెంకటయ్య, కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా కోకన్వీనర్ జనార్ధన్, విఆర్ఏలు సమీర్, నరేష్, శ్రీనివాస్, బాలయ్య పాల్గొన్నారు.

## ముర్రు పాలు బిడ్డకు శ్రేష్టమైనవి

- అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి



కార్యక్రమంలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి.

**కొందుర్గు, ఆగస్టు 8, (ప్రభాతవార్త) :**
బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని అంగనవాడీ లక్ష్మీబాయి అన్నారు. సోమవారం కొందుర్గు మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్సీ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎతో ఆరోగ్యవంతమైనవని ఆమె సూచించారు. తల్లిపాలు బిడ్డకు ఒక వరం లాంటిదని అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకుంటే బిడ్డ ఎంతో ఆరోగ్యంగా ఉంటుందని ఆమె సూచించారు. ప్రతి తల్లి పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుర్ల రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి బాబయ్య ఏఈఓ వాసవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత, శ్యామల, అంగన్‌వాడీ టీచర్లు పార్వతమ్మ, రాజమ్మ, శారద,కళావతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం

**బొంరాస్‌పేట్,ఆగస్టు 08,ప్రభాతవార్త:**
బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్పల్లి క్లస్టర్ ప్రాథమిక పాఠశాల బాపల్లి తండాలోని విద్యార్థులందరితో ఆజాదిక అమృత్ మహోత్సవ్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు సోమవారంరోజు ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల అందరితో గ్రామంలోని నలుమూలల వీధులలో కలియ తిరుగుతూ స్వాతంత్ర ఘనతను వివరిస్తూ ర్యాలీ తీశారు.అనంతరం విద్యార్థులను,గ్రామ ప్రజలను ఉద్దేశించి పాఠశాల ప్రధానోఫాధ్యయులు మాట్లాడుతూ...దేశమంతటా కుల,మత రహితంగా భారతీయులందరు జరుపుకునే పండుగ జాతీయ వజ్రోత్సవాలని అన్నారు.స్వాతంత్ర్యం సాధించి 75 వసంతాలు పూర్తి అవుతున్న సంధర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోది దేశ వ్యాప్తంగా ప్రజల్లో జాతీయవాద భావాలు మరియు దేశ భక్తిని పెంపొందించాలనే ఒక మంచి సదుద్దేశంతో "ఆజాదికా అమృత్ మహోత్సవ్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్, రవీందర్‌గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విద్యావంతు వేదిక నాయకులు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన నరేష్ మహారాజ్



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన నరేష్ మహారాజ్

**తాండూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :**
దివంగత మంత్రి చందుమహారాజ్ తనయుడు నరేష్ మహారాజ్ సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తాండూరు రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించనట్లు నరేష్ తెలిపారు.త్వరలో బీజేపీలో చేరుతున్నట్లు వెల్లడించారు.

## ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థినీలకు ఘనసన్మానం



విద్యార్థినీలను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

**కొత్తూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :**
కొత్తూర్ పురపాలికకు చెందిన విద్యార్థినులు విద్యలో అత్యంత ప్రతిభను కనబరిచినందుకు వాణి కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ఒక మద్యతరగతి కుటుంబానికి చెందిన నాగన్న,రామలక్ష్మి దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒకరు నాట్కో స్కూల్ సిబిఎస్ టెన్త్ క్లాసులో స్కూల్ టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా మరో కూతురు ఇంటర్మీడియట్ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000కి 999మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. దీంతో కొత్తూర్ మాజీ వార్డు సభ్యులు దేవేందర్‌ముదిరాజ్ ఆదివార తన పుట్టినరోజు సందర్భంగా కొత్తూర్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిఇభ కనబర్చిన విద్యార్థినీల వారి కుటుంబ సమక్షంలో విద్యార్థులను ఘనంగా సన్మానించి ఆర్థిక బహుమతులు అందజేశారు. అనంతరం దేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.... తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక మంచి కార్యక్రమం చేపట్టడం తన కర్తవ్యంగా భావిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన విద్యార్థినీలు విద్యలో ఉత్ ్తమ ప్రతిభను చాటినందుకు చాలా గర్వకారణమన్నారు. వారికి తన వి ధిగా వారిని సన్మానించి ఆర్థిక చేయూత ఇవ్వడం జరిగిందన్నారు.

## ఇంధన ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**యాచారం, ఆగస్టు 8 ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలను నియంత్రించలేకపోవడంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నందివనపర్తి గ్రామ ఉపసర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశాన్ని తాకట్టు పెడుతుందన్నారు. నిత్యావసరాల ధరలు పెరగడంతో సామాన్యుల నడ్డి విరిచినట్లు అవుతుందన్నారు. ఇంధన ఉత్పత్తుల ధరలు ప్రపంచ దేశాల్లో తగ్గుతుంటే భారత దేశంలో పెరగడం కారణమేమిటో అర్థం కావడం లేదన్నారు. కార్పోరేట్ గుప్పిట్లో భారతదేశం ఉందని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పథకాలన్ని దేశానికి ఆదర్శంగా నిలుస్తు్న్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

-మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 8. ప్రభాతవార్త :** గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే జాబ్‌మేళా సద్వినియోగపర్చుకోవాలని మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి తెలిపారు. సోమవారం ఆమె మేడ్చల్‌లో మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10 న ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఈ మేళాలో ఫార్మా, స్కిల్స్ అండ్ మార్కెటింగ్,రవాణా, ఆటో మొబైల్, సెక్యూరిటి అండ్ హౌజ్‌కీపింగ్ తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారని పేర్కొన్నారు. ఈ మేళాకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజి విద్యార్హత కలిగి, 18 నుంచి 35 సంవత్సరాలు గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు జాబ్‌మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆజాది కా గౌరవ్ యాత్రను విజయవంతం చేయాలి

**చౌడపూర్ ఆగస్టు8,ప్రభాతవార్త :**
రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేపడుతున్న ఆజాది కా గౌరవ్ యాత్రలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్ తెలిపారు.9వ.తేది నుండి 11వ తేది వరకు నిర్వ హించే పాదయాత్రలో 9వ తేదిన తాండూరు నుండి కొండగల్ వరకు ,పదవ తేదిన కొడంగల్ నుంచి పరిగి వరకు 11న పరిగి నుండి వికారాబాద్ వరకు ఉంటుందని ,ప్రతి కార్యకర్త పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.యాత్రలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,కొండగల్ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి,మాజీ మంత్రి ప్రసాద్ కుమార్,టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ రమేష్ మహారాజ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని ,కార్యకర్తలు హాజరై యాత్రను విజయవంతం చేయాలని అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.

## వ్యక్తి అదృశ్యం

**మేడ్చల్, ఆగస్టు 8. ప్రభాతవార్త :** ఇంటి నుండి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలో నివాసముండే ప్రమోద్ విలాస్ జాదవ్ (30) ప్రైవేట్ కంపనీలో పని చేస్తున్నాడు. అతను ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదు. అతని కోసం వెతికినా ఆచూకిలభించకపోవడంతో సోమవారం తండ్రి విలాజ్ ఆనంద జాదవ్ మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లోఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.